Fri 10-Nov-06

ఆంధ్రజ్యోతి

# డల్లాస్‌లో స్మితా మాధవ్ విశిష్టప్రదర్శన



డల్లాస్, నవంబర్ 8: తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్(టాన్‌టెక్స్), వేగేశ్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారంనాడు ఇర్వింగ్ ఆర్ట్స్ సెంటర్‌లో స్మితామాధవ్ భరతనాట్యం, కర్నాటక శాస్త్రీయ సంగీత కచేరీ అద్భుతంగా సాగింది.

ఈ కార్యక్రమాల అనుసంధానకర్తగా శ్రీమతి రాజేశ్వరి ఉదయటగిరి వ్యవరించారు. టాన్‌టెక్స్ ప్రెసిడెంట్ మూర్తి ములకుట్ల ఆహూతులకు స్వాగతం పలికారు. వేగేశ్న ఫౌండేషన్ కార్యకలాపాలను నేషనల్ టూర్ కోఆర్డినేటర్స్‌లో ఒకరైన చిట్టెన్‌రాజు వంగూరి వివరించారు. వేగేశ్న ఫౌండేషన్ ముఖ్యులు ప్రసాద్ తోటకూర ఇర్వింగ్ సిటీ మేయర్ హెర్బెర్ట్ గేర్స్‌ను ఆహూతులకు పరిచయం చేశారు.

సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ ఆఫ్ ఇర్వింగ్ స్మితను సత్కరించి, ఇర్వింగ్‌సిటీ తరుపున ప్రత్యేక ప్రతిభా అవార్డు అందజేశారు. నవంబర్5వ తేదీని సిటీ ఆఫ్ ఇర్వింగ్‌లో వేగేశ్న ఫౌండేషన్ డేగా ప్రకటించి, వేగేశ్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు వంశీ రామరాజుకు డిక్లరేషన్‌ను అందజేశారు. మేయర్ స్మిత ప్రతిభా పాటవాలను ఎంతగానో మెచ్చుకోవడమే కాక కార్యక్రమం ముగిసేవరకూ ఉండి ఆనందించారు.

చివర్లో వేగేశ్న ఫౌండేషన్‌కు వెయ్యి డాలర్లను విరాళంగా ఇచ్చారు. స్మితను, నత్య సంగీత కార్యక్రమం

లో పాల్గొన్న ఇతర కళాకారులను ప్రశంసించారు. హైదరాబాద్‌కు చెందిన కళాకారిణి కుమారి స్మితమాధవ్ వికలాంగులైన పిల్లల పునరావాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్వచ్ఛందసంస్థ అయిన వేగేశ్న ఫౌండేషన్‌కు నిధుల సేకరణకోసం అమెరికాలో పర్యటిస్తూ, వివిధ ప్రదర్శనలు ఇస్తున్నారు. స్మిత ప్రతిభావంతురాలైన గాయనీమణి, విశేషప్రతిభగల భరతనాట్య కళాకారిణి.
స్మిత ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తూ, వేగేశ్న ఫౌండేషన్ సహాయార్థం చక్కటి ఆర్కెస్ట్రాతో సంగీత నత్య ప్రదర్శనలు ఇస్తున్నారు. అమెరికాలోని 20కి పైగా కేంద్రాలలో స్మిత, ఆమె ట్రూప్ ప్రదర్శనలు ఇచ్చారు. బహుముఖప్రజ్ఞావంతురాలైన స్మిత అపూర్వరీతిలో రెండు భాగాలుగా ప్రదర్శనలిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. స్మిత మొదట గంటసేపు భరతనాట్యం ప్రదర్శిస్తూ, చక్కటి అభినయం తో, హావభావాలు ప్రదర్శిస్తూ ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేశారు. మల్లారితో కార్యక్రమాన్ని ప్రారంభించి ఆదిశంకరాచార్య సౌందర్యలహరి నుంచి నవరసశ్లోకాలకు అనుగుణంగా అభినయాన్ని ప్రదర్శించారు. తర్వాత రేవతి రాగంలో శివతాండవాన్ని ప్రదర్శిస్తూ , తెలుగు, తమిళం, సంస్కృతం భాషలలో వివిధశాస్త్రీయ సంగీత కతులకు అనుగుణంగా పదం, శ్రీ కష్ణుడి బాల లీలలను వివరించే మావల్ల కాదమ్మ గీతాన్ని ప్రదర్శించారు. చివర్లో తిల్లాన ప్రదర్శించారు.

రెండో భాగంలో స్మిత తన మదు మధుర గానంతో శాస్త్రీయ సంగీతామతాన్ని అందించి శ్రోతలను అలరించారు. హైదరాబాద్ సిస్టర్స్‌గా పేరొందిన లలిత, హరిప్రియ వద్ద శాస్త్రీయ సంగీతంలో శిక్షణ పొందిన స్మిత అన్నమాచార్య సంకీర్తన శ్రీమన్నారాయణ..తో ఆరంభించి, త్యాగరాజ, అన్నమయ కీర్తనలను ఆలపించారు . కాపీ రాగంలో నమోనారాయణ గానం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శ్యామల రుమాళ్ళ, రాజారెడ్డి, ఇతర ఎగ్జిక్యూటివ్ సభ్యులను, ప్రేక్షకులను, డోనర్లు అందరికీ మూర్తి ములకుట్ల ధన్యవాదాలు తెలిపారు. అలాగే స్మితామాధవ్, ఆమె ట్రూప్ సభ్యులను అభినందించారు.

నవంబర్ 6న ఆర్లింగ్‌టోన్ లో స్మిత అద్భుత నత్య ప్రదర్శనతో యూనివర్సిటీ ఆఫ్‌నార్త్ టెక్సాస్ విద్యార్థుల అభినందనలు అందుకున్నారు. యూనివర్సిటీ ఆఫ్ నార్త్ ఎక్సాస్, ఫైన్ ఆర్ట్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్ పుప్పల స్మితను , కళాకారులను అభినందించి, మొమెంటోలు అందజేశారు.